

గ్రామాల్లో పరిశుభ్రతకు ప్రాధాన్యం..

ప్రజాశక్తి -గుడ్లూరు : సీజన్ మారుతున్న నేపథ్యంలో గ్రామాల్లో పరిశుభ్రతకు ప్రాధాన్య తనిస్తున్నట్లు ఎంపిడిఒ వెంకటేశ్వరరావు తెలిపారు. గుడ్లూరు రాళ్లపాడు భారీ మంచినీటి పథకానికి సంబంధించిన గుడ్లూరు ఉన్నత పాఠశాల దగ్గర ఉన్న రక్షణ నీటి పథకం ట్యాంకులను ఎంపిడిఒ వై వెంకటేశ్వరరావు పారిశుద్ధ కార్మికుల చేత ఆదివారం పరిశుభ్రం చేయించారు. గత కొంతకాలంగా తాగునీరు పరిశుభ్రంగా రావడం లేదని గ్రామస్తులు గ్రామ పంచాయతీ అధికారులు, ఎంపిడిఒ దష్టికి తీసు కెళ్లారు. రక్షిత నీటి పథకం ట్యాంకును పరిశీలించి మొత్తం క్లీన్ చేయించారు. అన ంతరం బ్లీచింగ్ వేసి తాగునీరు కలుషితం లేకుండా చర్యలు తీసుకున్నారు. గుడ్లూరు నుంచి చెమిడిదిపాడు వెళ్లే డొంకలో రహదారికి ఇరువైపులా ఉన్న ముళ్ల చెట్లని జెసిబి సాయంత్రం తొలగించారు. గుడ్లూరు గ్రామ సర్పంచ్ శంకర్ పాల్గొన్నారు.

బ్లీచింగ్ చల్లిస్తున్న ఎంపిడిఒ

పంచాయతీల్లో స్తంభించిన పాలన

డిప్యూటేషన్లతో 'గ్రేడ్లు' తారుమారు

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

హోదాలను పరిగణలోకి తీసుకొని పంచాయతీలకు కార్యదర్శులను నియ మించాలి. అయితే పంచాయతీ శా ఖ ఉన్నతాధికారులు అందుకు భిన్నంగా గ్రేడ్ వన్ హోదా పంచాయతీకి గ్రేడ్ 4 కార్యదర్శిని, గ్రేడ్ 1 హోదా గలిగిన పంచాయతీకి గ్రేడ్ 4 హోదా కార్యదర్శిని నియమించడంతో రెండు పంచాయతీలలో పరిపాలన స్తంభించడమే కాకుండా గందరగోళం నెలకొంది. ప్రస్తుతం ఈ దుస్థితి తోటపల్లి గూడూరు మండలంలో ఏర్పడింది. మండలంలోని నరుకూరు పంచాయతీకి గ్రేడ్ 4 హోదా ఉంది. ఈ మేరకు ప్రభు త్వం గ్రేడ్ 4 హోదా కలిగివున్న ప్రవల్లికను నియమించింది. గ్రేడ్ 1 హోదా కలిగిన వరిగొండ పంచాయ తీకి గ్రేడ్ 1 హోదా గల అజీజ్

కార్యదర్శిగా నియమితు లయ్యారు. అంతవరకు బాగానే వుంది. అయితే రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గిన అధికారులు హోదాలు, గ్రేడ్లను పరిగణలోకి తీసుకోకుండా డిప్యూటేషన్లపై కార్యద ర్శులను బదిలీ చేశారు. ఎలాగంటే గ్రేడ్ 1 హోదా ఉన్న వరిగొండ పంచాయతీకి గ్రేడ్ 4 హోదా గల ప్రవల్లికను, గ్రేడ్ 4 హోదా గల నరుకూరు పంచాయతీకి గ్రేడ్ 1 హోదా కలిగిన అజీజ్ లను కార్యదర్శులుగా నియమించారు. అధికారుల తీసుకొన్న అనాలోచిత నిర్ణయంతో ఈ రెండు పంచా యతీలలో గందరగోళ పరి స్థితులు నెలకొన్నాయి. ఫలితంగా పంచాయతీలో పాలన స్తంభించింది. గ్రేడ్ల గందరగోళం నెలకొనడంతో సాంకేతిక సమస్యలు ఉత్పన్నమయ్యాయి. ఈ నేపథ్యంలో గత రెండు నెలలుగా కార్యదర్శులు జీతాలకు కూడా నోచుకోవడం లేదు. ఇకపోతే కార్యదర్శుల హోదాలు తారుమారు కావడంతో పంచాయతీలలో అభివద్ధి కూడా ఆగిపోయింది. ఏదేమైనా కార్యదర్శులు నియా మకంలో హోదాలు తారుమారు కావడంతో గత రెండు నెలల నుంచి రెండు పంచా యతీలలో పాలన పూర్తిగా స్తంభించడం గమనార్హం. పరిస్థితులను చక్కదిద్దాల్సిన అధికారులు నిమ్మకు నీరెత్తిన చందంగా వ్యవహ రిస్తుండడం విడ్డూరం. ఈ నేపథ్యంలో కలెక్టర్ ఆనంద్ జోక్యం చేసుకొని పరిస్థి తి చక్కదిద్దాలని ఈ రెండు గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

తేజశ్వనికి శుభాకాంక్షలు తెలుపుతున్న 'ఇంటూరి'

తేజస్వినికి 'ఇంటూరి' శుభాకాంక్షలు

ప్రజాశక్తి-కందుకూరు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సజనాత్మక , సంస్కృతి సమితి ఛైర్‌పర్సన్‌గా బాధ్యతలు స్వీకరించిన పొడపాటి తేజస్వినిని వారి కార్యాలయంలో ఎంఎల్‌ఎ ఇంటూరి నాగేశ్వరరావు ,ఒంగోలు ఎంఎల్‌ఎ దామచర్ల జనార్దన్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆమెకు వారు శుభాకాంక్షలు తెలిపారు.

ఆహార పొట్లాలు అందజేత

ప్రజాశక్తి-కందుకూరు

"ఆకలికి అందరూ బంధువులే" అనే నినాదంతో కుల,మతాలకతీతంగా నిర్వహిస్తున్న సేవ కార్యక్రమాల్లో బాగంగా ఆదివారం ఐ.ఎఫ్.సి ఫౌండేషన్ కందుకూరు వారి ఆధ్వర్యంలో ఒక దాత సహాయంతో కందుకూరులో వద్దులను గుర్తించి ఆదివారం వారికి ఆహార ప్యాకెట్లు అందజేవారు. ఫౌండేషన్ సెక్రెటరీ షంషేర్ మాట్లాడారు. ప్రెసిడెంట్ సాజిద్, ట్రజరర్ హఫీజ్,ఇంచార్జ్ అయూబ్ ఖాన్ పఠాన్ , షంషఉద్దీన్, పాల్గొన్నారు.

ఫీజుల కోసం ఒత్తిడి చేయొద్దు : కలెక్టర్

ప్రజాశక్తి-నెల్లూరు

ఫీజులు సకాలంలో చెల్లించ లేదని సర్టిఫికేట్లు అందజేయకుండా, తరగతులకు హాజరు కాన్వికుండా విద్యార్థులను వేధింపులకు గురిచే యొద్దని, ఆ విధంగా వేధింపులకు పాల్పడితే చర్యలు ఉంటాయని కలెక్టర్ ఒ. ఆనంద్ ప్రయివేటు కాలేజీ యాజమాన్యాలను హెచ్చరించారు. ఆదివారం ఈమేరకు పత్రికలకు ఒక ప్రకటన విడుదల చేశారు.కొన్ని కళాశాలల యాజమాన్యాలు ఫీజు రీయింబర్స్మెంట్ చేయ లేదనే కారణంతో క్లాసులకు రానివ్వకపోవడం ,ప్రాక్టికల్స్ కు హాజరు కానివ్వక పోవడం,పాస్ సర్టిఫికెట్లు జారీ చేయక పోవడం వంటి అంశాలు ప్రభుత్వం దష్టికి వఛాయని, ఫీస్ రీయింబర్స్ మెంట్ విషయంలో విద్యార్థినీ విద్యార్థులను వేధింపులకు గురిచేస్తే కళాశాలల యాజమాన్యాలపై కఠిన చర్యలు తీసు కుంటామన్నారు.ప్రస్తుత విద్యా సంవత్సరానికి సంబంధించిన ఫీజు రీయిం బర్స్‌మెంట్‌ను నేరుగా కాలేజీలకు విడుదల చేస్తామని, పాత బకాయిలు కూడా క్రమంగా విడుదల చేస్తామని ప్రభుత్వం ఇప్పటికే ప్రకటించినందున పరీక్షలకు హాజరయ్యే విద్యార్థిని విద్యార్థులను ఫీజులు విషయమై వేధించరాదని కలెక్టర్ కోరారు.ఈ మేరకు కళాశాలల ప్రిన్సిపల్స్ తో విద్యా శాఖ అధికారులు సమావేశం ఏర్పాటు చేసి ఫీజు రీయింబర్స్‌మెంట్ విషయమై విద్యార్థులను తరగతులకు హాజరు కానివ్వడం లేదని లేదా ప్రాక్టికల్ పరీక్షలకు హాజరు కానివ్వలేదని, పాస్ సర్టిఫికెట్లు ఇవ్వడం లేదని జిల్లాలో ఎక్కడైనా ఫిర్యాదు అందితే, సదరు యాజమాన్యాలపై చర్యలు తీసుకుంటామని తెలిపామని కలెక్టర్ ఆనంద్ చెప్పారు.

'వెన్నెలకంటి' సేవలు చిరస్మరణీయం

ప్రజాశక్తి-నెల్లూరు :వెన్నెలకంటి రాఘవయ్య సేవలు మరువలేనివని, గిరిజనుల అభ్యున్నతి కోసం విశేషంగా కృషి చేసిన వ్యక్తి అని, ఆయన ఆశయాలను గిరిజన యువత ఆదర్శవంతంగా తీసుకోవాలని యానాదుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కెసి పెంచలయ్య పిలుపు నిచ్చారు. ఆదివారం వెన్నెలకంటి రాఘవయ్య 43 వ వర్ధంతిని పురస్కరించుకొని నగరంలోని వెన్నెకంటి రాఘవయ్య భవన్ లో యానాదుల సంక్షేమ సంఘం, యానాది గిరిజన ఉద్యోగుల సంఘం, ఆదిమ జాతి సేవక్ ట్రస్టు ఆధ్వర్యంలో వెన్నెలకంటి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నాయకులు మాట్లాడుతూ వెన్నెలకంటి రాఘవయ్య జయంతి ని ప్రభుత్వమే అధికారికంగా నిర్వహించాలని కోరారు. కార్యక్రమంలో యానాదుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కెసి పెంచలయ్య, జిల్లా అధ్యక్షులు మానికల మురళీ,

జిల్లా కోశాధికారి యల్లంపల్లి రమేష్, మహిళా అధ్యక్షురాలు చెంబేటీ ఉష, నగర అధ్యక్షురాలు కల్లూరు వరలక్ష్మీ, రాష్ట్ర ఉపాధ్యక్షులు తలపల చంద్రమౌళి, ట్రస్టీ పోట్లూరు ప్రసాద్, మోపూరు శేషయ్య, పోట్లూరు శ్రీనివాసులు, యానాది గిరిజన ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు చేవూరు సుబ్బారావు, జిల్లా అధ్యక్షులు బూదూరు కేశవరామ్, జిల్లా ప్రధాన కార్యదర్శి మలికి చెంచయ్య పాల్గొన్నారు.

ప్రారంభానికి నోచని గ్రామ సచివాలయం

ప్రజాశక్తి -వలేటివారిపాలెం

మండలంలోని అంకభూపాలపురం, అయ్యవారిపల్లె గ్రామాల్లో గత ప్రభుత్వ హయంలో పూర్తయిన గ్రామ సచివాలయాలు నేటికి ప్రారంబానికి నోచుకోలేదు. ఆ గ్రామాల్లో ఒక్కో గ్రామ సచివాలయం రూ 45 లక్షలతో నిర్మిచి వదిలేశారు. పనులు పూర్తయి ఏడాది దాటినా ఇంకా ప్రారంభించకుండా అధికారులు ఆలసత్యం ప్రదర్శిస్తున్నారు. భవనాలు నిర్మించి ప్రారంభించకపోవంతో అద్దె భవనాల్లో అరకొర వసతులు నడుమ కార్యకలాపాల నిర్వహణకు సచివాలయ సిబ్బంది తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. నిర్మాణాలు పూర్తయినా భవనాలకు గత ప్రభుత్వం సక్రమంగా బిల్లులు చెల్లించకపోవడంతో ఆయా గ్రామాల్లో నూతన భవనాలు ప్రారంభానికి నోచుకోక అలంకారప్రాయంగా మారాయి. ఇప్పటికైనా సంబందిత ఆదికారులు స్పందించి.. గుత్తేదారులకు బిల్లులు చెల్లించి పూర్తయిన సచివాలయ భవనాలను ప్రాంభించాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

సభ్యత్వాలు నమోదు చేస్తున్న దశ్యం

ముమ్మరంగా టిడిపి సభ్యత్వ నమోదు

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

టిడిపి సభ్యత్వ నమోదు చేసుకున్న ప్రతి ఒక్కరికీ జీవితంలో ఎంతో ఉపయోగమని టిడిపి సీనియర్ నాయకులు, ఎంపిటిసి సభ్యులు కొణతం రఘుబాబు పేర్కొన్నారు. తోటపల్లిగూడూరు మండలం నరుకూరు గ్రామంలో ఆదివారం టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రకం ముమ్మరంగా జరిగింది. ఈ సందర్భంగా రఘుబాబు మాట్లాడుతూ సిఎం నారా చంద్రబాబునాయుడు ఆదేశాలు మేరకు సర్వేపల్లి నియోజకవర్గం ఎంఎల్‌ఎ సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి పిలుపు మేరకు టిడిపి సభ్యత్వ నమోదు ప్రక్రియ ఓ ఉద్యమంలా సాగుతుందన్నారు. టిడిపి సభ్యత నమోదు చేసుకున్న ప్రతి కార్యకర్తకి జీవితంలో ఎంతో ఉపయోగపడుతుందని రఘుబాబు తెలిపారు. టిడిపి సభ్యత్వ నమోదు ప్రక్రియ రికార్డు సష్టిస్తుందన్నారు. రఘుబాబు తెలిపారు. మాజీ ఎంపీటీసీ సభ్యు లు పాకం వెంకయ్య, గ్రామ పార్టీ అధ్యక్షులు ఆరికాటి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ఎన్‌సిసి దినోత్సవ వేడుకలు

ప్రజాశక్తి -నెల్లూరు డెస్క్: నెల్లూరులోని అన్నమయ్య సర్కిల్ వద్దనున్న ఓవెల్ పాఠశాలలో ఎన్‌సిసి డే వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. నేవెల్ ఎన్‌సిసి కమాండింగ్ ఆఫీసర్ గణేష్ గోదామ్ గాపే ఆద్వర్యంలో ఎన్‌సిసి డేని పురస్కరించుకుని సామాజిక బాధ్యతగా పాఠశాల చుట్టూ పక్కల రోడ్డుకు ఇరువైపులా దాదాపు 50 మొక్కలు నాటి వారి సంరోణ బాధ్యతను తీసుకున్నారు. పాఠశాల డైరెక్టర్ ఆర్.వేణు సీఈవో ఆర్. ప్రమీల మాట్లాడుతూ ఎన్‌సిసి కార్యక్రమాల ద్వారా క్రమశిక్షణ, అంకితభావం, చిత్తశుద్ధి అలవర్చుకోవాలని సూచించారు.కేర్ టేకర్ ఆఫీసర్ ఎం.గంగాధర్ కోవెల్ ఐ సి ఓ పాఠశాల ప్రిన్సిపాల్ యు.రమణయ్య నాయుడు ఓవెల్ ఎఫ్ సి ఓ ప్రిన్సిపాల్ ఎస్ కె రఫీ జిఎం. మహదేవ్ ఈడి. బాలు డిజిఎం శ్రీనివాసులు, ఎజిఎం ఉన్నారు.

వ్యాసరచన పోటీలకు స్పందన

ప్రజాశక్తి-నెల్లూరు :గిరిపుత్ర ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్థానిక అయ్యప్ప గుడి సమీపంలోని గుర్రం బాబయ్యా కల్యాణమండపంలో బిర్సాముండా వ్యాస రచన పోటీలు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నగర మేయర్ స్రవంతిజయవర్ధన్ , ఉలవపాడు జెడ్.పి.టీసి చేవూరు అరుణా , సంఘాల నాయకులు పాల్గొన్నారు. మేయర్ స్రవంతి జయవర్ధన్ మాట్లాడుతూ స్వాతంత్ర్యం కోసం బ్రిటీష్ వారితో పోరాడి గిరిజనుల పోరాట పటిమను ప్రపంచానికి చాటిచెప్పిన మహోన్నత వ్యక్తి బిర్సా ముండా జీవిత చరిత్రపై గిరిపుత్ర ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో వ్యాసరచన పోటీలు నిర్వహించడం అభినం దనీయమన్నారు. అనంతరం గిరిపుత్ర ఫౌండేషన్ నిర్వాహకులు చేవూరు శ్రీనివాసులు మాట్లాడుతూ మాట్లాడారు.గిరిజన నాయకులు, విద్యార్థిని- విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. 350 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మేయర్ స్రవంతి

నేడు ప్రజా సమస్యల పరిష్కార వేదిక

నెల్లూరు : ప్రభుత్వం ప్రజల కోసం నిర్వహిస్తున్న ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) కార్యక్రమంలో ప్రజలు పాల్గొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని కమిషనర్ సూర్యతేజ ఆకాంక్షించారు. నేడు నగరపాలక సంస్థ కార్యాలయంలో ఉదయం 10.00 గంటలకు జరిగే కార్యక్రమంలో ప్రజలు వారి సమస్యల పరిష్కారం కోసం కార్యాలయంలో కమీషనర్ ను కలిసి సమస్యలను ఫిర్యాదు చేయవచ్చున్నారు.

కమిషనర్ సూర్యతేజ

కష్టపడే కార్యకర్తలకు గుర్తింపు : ఇంటూరి

ఎంఎల్‌ఎ నాగేశ్వరరావును సన్మానించిన 'జనిగర్ల'

ప్రజాశక్తి-కందుకూరు

గుడ్లూరు మండల పార్టీ అధ్యక్షులు జనిగర్ల నాగరాజుకు యాదవ్ కార్పొరేషన్ డైరెక్టర్‌గా నియమితులైన సందర్భంగా ఆదివారం కందుకూరు నియోజకవర్గం టిడిపి కార్యాలయంలో అసెంబ్లీ సమావేశాల తర్వాత నియోజకవర్గానికి వచ్చిన ఇంటూరి నాగేశ్వరరావును జనిగర్ల నాగరాజు శాలువాతో ఘనంగా సత్కరించి ప్రత్యేక కతజ్ఞతలు తెలిపారు. ముందుగా పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఇంటూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ కష్టపడిన ప్రతి కార్యకర్తకు తెలుగుదేశం పార్టీలో గుర్తింపు ఉంటుందన్నారు. జనిగర్ల నాగరాజుకు యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ గా రావడంతో తెలుగుదేశం పార్టీలో బిసిలకు గుర్తింపు ఉంటుందని రుజువైందని తెలిపారు. గుడ్లూరు మండలంలో టిడిపి నాయకులు, కార్యకర్తలను అందరిని సమన్వయం చేసుకుంటూ, ముందుకు సాగాలని సూచించారు. కందుకూరు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీలో ఎప్పుడు బడుగు బలహీన వార్గలకు మంచి గుర్తింపు ఉంటుందన్నారు. గతంలో తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు బిసిలకు మార్కెటింగ్ యార్డ్ చైర్మన్ పదవి, మాలకొండ ట్రస్ట్ బోర్డు చైర్మన్ పదవి ఇచ్చారని గుర్తు చేశారు. గుడ్లూరు మండలం పార్టీ అధ్యక్షులు యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ నియమితులైన నాగరాజు మాట్లాడుతూ ముందుగా తనకు ఈ పదవి రావడానికి కారణమైన డైనమిక్ లీడర్ ఇంటూరి నాగేశ్వరరావుకి ప్రత్యేక కతజ్ఞతలు తెలుపుతున్నట్లు తెలిపారు. టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు, యువనేత నారా లోకేష్‌కి,డిప్యూటీ సిఎం కొణిదెల పవన్ కళ్యాణ్‌కి, బిజెపి జనసేన నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.. గత ఎన్నికల్లో గుడ్లూరు మండలంలో తెలుగుదేశం పార్టీకి భారీ మెజార్టీ రావడం ఇంటూరి నాగేశ్వరరావు ఎంఎల్‌ఎగా గెలవడం.. మండల పార్టీ అధ్యక్షులు పనిచేయటం తనకు చాలా సంతోషానిచ్చిందన్నారు. అనంతరం నాయకులు కార్యకర్తలు నాగరాజుకు అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, ఉలవపాడు మండల పార్టీ అధ్యక్షులు రాచగర్ల సుబ్బారావు, పార్టీ నాయకులు చిలకపాటి మధుబాబు, చెరుకూరి సూర్యనారాయణ, షేక్ రఫీ, బెజవాడ ప్రసాద్ ఉన్నారు.

మాట్లాడుతున్న ఎంఎల్‌ఎ ఇంటూరి నాగేశ్వరరావు

ఎంఎల్‌ఎ ఇంటూరి, జనిగర్ల నాగరాజులను సన్మానిస్తున్న నాయకులు

చిల్డ్రన్స్ పార్కులో ఆహ్లాదం..

సందడి చేసిన చిన్నారులు

ప్రజాశక్తి-కందుకూరు

కందుకూరు పట్టణంలోని ఆర్‌టిసి బస్టాండ్ ఆనుకుని ఉన్న చిల్డ్రన్స్ పార్క్‌లో ఆహ్లాద వాతావరణం నెలకొంది. దీంతో ఆ పార్కు జనంతో కళకళలాడుతోంది. కందుకూరు పట్టణంలో చిన్న పిల్లల కోసం ఆర్‌టిసి బస్టాండ్ ఆనుకొని ముత్యాల కుంటలో మున్సిపాలిటీ వారు పార్కు నిర్మించారు. పార్కులో అందమైన చెట్ల తో పాటు చిన్నారులు ఆడుకోవడానికి ఊయలలు, రంగులు రాట్నాలు, జారుడుబల్లలు వంటివి ఏర్పాటు చేశారు. నిత్యం ఈ పార్కు చిన్నారులతో కలకలలాడుతూ కనిపిస్తుంది. ఆదివారం అయితే పెద్ద సంఖ్యలో చిన్నారులను తీసుకొని తల్లిదండ్రులు రావడంతో సందడి సందడిగా కనిపిస్తోంది. నేటి ఆదివారం పార్కు చిన్నారులతో నిండి కళకళలాడుతూ కనిపించింది. పార్కు ప్రజలకు ,చిన్నారులకు ఆహ్లాదాన్ని కలిగిస్తుంది. పట్టణంలో ఉన్న ఏకైక పార్కు ఇదే కావడంతో నిత్యం ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుంది. చిన్న పిల్లలను తీసుకొని పార్కులో సేదతీరుతున్న వారి సంఖ్య రోజుకి పెరుగుతుంది. పార్క్ నిర్వహణ కూడా ఎంచక్కా ఉండటంతో ప్రజల రద్దీ పెరుగుతుందివుంది.ఇలాంటి పార్కులు మరి కొన్ని ఏర్పాటు చేస్తే ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది.

చిన్నారులు, జనంతో కళకళలాడుతున్న పార్కు

నాయకత్వ శిక్షణను బహిష్కరించాలి : ఫ్యాప్టో

ప్రజాశక్తి-నెల్లూరు :ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాశాఖ అధికారుల రెసిడెన్షియల్ ట్రైనింగ్ (లీడర్ షిప్ ట్రైనింగ్)ను బహిష్కరించాలని ఫ్యాప్టో జిల్లా కమిటీ పిలుపు నిచ్చింది. ఆదివారం ఈ మేరకు పత్రికలకు ఫ్యాప్టో జిల్లా కమిటీ ఒక ప్రకటన విడుదల చేసింది. ఈ సమస్యపై ఫ్యాప్టో రాష్ట్ర శాఖ పలుమార్లు రాష్ట్ర అధికారుల దష్టికి తీసుకువెళ్లి ఉపాధ్యాయులు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారని వారికి శిక్షణ కార్యక్రమం ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాశాఖ అధికారులకు వారి వారి సొంత జిల్లాలోనే ఇవ్వాలని ఫ్యాప్టో ప్రభుత్వానికి విజ్ఞప్తి చేయగా అంగీకరించి తిరిగి మరలా తమ ప్రతిపాదనలను పెడచెవిన పెట్టి యధావిధిగా ట్రైనింగ్ లను పాత పద్ధతిలోనే కొనసాగించడాన్ని జిల్లా శాఖ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. జిల్లా లోని ఉపాధ్యాయులకు జిల్లాలోనే శిక్షణ ఏర్పాటు చేయాలని ఫ్యాప్టో జిల్లా శాఖ డిమాండ్ చేస్తుందన్నారు.ప్రస్తుతం విడుదల చేసిన టువంటి షెడ్యూలు ఫ్యాప్టో ప్రతిపాదనకు విరుద్ధంగా ఉన్నందున ట్రైనింగులను బహిష్కరిస్తున్నట్లు ఫ్యాప్టో జిల్లా చైర్మన్ ,సెక్రటరీ జనరల్ సురేంద్ర రెడ్డి, మాసా ప్రసాద్ తెలిపారు.

ఆశ్రమంలో జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి-నెల్లూరు :వనంతోపు సెంటర్ నెల్లూరు జనహిత చిన్నారుల వద్దుల ఆశ్రమ నందు పొనక మల్లికార్జున రెడ్డి - సునంద దంపతుల కుమారుడు శశిధర్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు వాత్సల్య చిన్నారుల మధ్య ఘనంగా నిర్వహించారు. ఆదివారం ఆశ్రమంలోని పిల్లలకు బర్తడే వేడుకల్లో భాగంగా స్వీట్స్ కేకులు అందజేశారు. జనహిత వాత్సల్య చిన్నారుల మధ్య పెద్దలు సమక్షంలో పుట్టినరోజు వేడుకలు జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని మల్లికార్జున రెడ్డి, సునందలు తెలియజేశారు.వారిని ఎపి హంస జిల్లా అధ్యక్షులు చేజర్ల సుధాకర్ రావు అభినందించారు.వాత్సల్య ఆర్గనైజింగ్ సెక్రెటరీ సాంబశివరావు, ఆశ్రమ సిబ్బంది మల్లికార్జున, గిరి తదితరులు పాల్గొన్నారు.

గుంతలమయంగా ఉన్న రహదారి

రహదారి అస్తవ్యస్తం

ప్రజాశక్తి -గుడ్లూరు రూరల్

గుడ్లూరు మండలంలోని గుడ్లూరు నుంచి నరసాపురం వెళ్లే రహదారి గుంతలు మయం కావడంతో వాహనదారులు రాకపోకల సమయంలో ఇబ్బందులు ఎదుర్కొం టున్నారు. గుడ్లూరు నుంచి మొగల్లూరు- చిన్నలాటరపీ, పెద్ద లాటరపీ, జానకంపేట, నరసాపురం వరకు రోడ్డు అస్తవ్యస్తంగా మారడం వల్ల ప్రయాణికులు, వాహనదారులు రైతులు తాము పండించిన పంటను గమ్యానికి చేర్చుకోవ డానికి అనేక రకాల ఇబ్బందులు పడుతున్నారు. వాహనాలు తొందరగా చెడిపోవడం వల్ల అధికభారం పడుతుందన్నారు. ఈ రోడ్డు వేయడం వల్ల 5 గ్రామాల బాగు పడ తాయని సంబంధిత అధికారులు స్పందించి రోడ్డు నిర్మాణం చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

కంపచెట్లు తొలగింపు..

ప్రజాశక్తి -గుడ్లూరు రూరల్

ఎంఎల్‌ఎ ఇంటూరి నాగేశ్వరరావు గుడ్లూరు మండలంలోని రహదారులకు ఇరువైపులా ఉన్న పిచ్చి మొక్కలు తొలగించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ నేపథ్యంలో గుడ్లూరు గ్రామంలోని సినిమా హాల్ సెంటర్ వద్ద నుండి చెమిడితిపాడు డొంక రోడ్డు వరకు ఉన్న కంపచెట్లను సర్పంచ్ శంకర్ ఆధ్వర్యంలో తొలగించారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

ప్రజాశక్తి - సైదాపురం

లారీ ఢీకొని ఇద్దరు వ్యక్తులకు గాయాలైన సంఘటన సైదాపురం మండల పరిధిలోని భారత పెట్రోల్ బంకు వద్ద ఆదివారం జరిగింది. నిత్యం కడప, కోడూరు,రాజంపేట, నుండి సైదాపురం మార్గం మీదుగా అరటికాయ లోడుతో వందల వాహనాలు గూడూరు మార్కెట్ యార్డుకు వెళ్తుంటాయి. ఈ నేపథ్యంలో సైదాపురం మండలం కలిచేడు గ్రామంలో బైక్‌పై వెళ్తున్నవారిని ఓ లారీ ఢీకొట్టడంతో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. గాయపడ్డ వారిని అంబులెన్స్ ద్వారా ఆస్పత్రికి తరలించారు. వైద్యసేవలందిస్తున్నారు.

దుస్తులు అందజేస్తున్న దృశ్యం

పేదలకు దుస్తులు పంపిణీ

ప్రజాశక్తి-కందుకూరు

పట్టణంలోని వాసవి క్లబ్ ల ఆధ్వర్యంలో ఆదివారం కందుకూరు వాసవి క్లబ్ లెజెండ్స్ ప్రెసిడెంట్ డాక్టర్ రవ్వా శ్రీనివాసులు సాహకారంతో వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ ట్రెజరర్ శిద్దా వెంకట సూర్యప్రకాష్ రావు , జయశ్రీ దంపతుల వివాహ వార్షికోత్సవం సందర్భంగా కందుకూరు శివాలయం వద్ద ఉన్న నిరాశ్రయులు, నిరుపేదల మహిళలకు చీరలు, చిన్నారులకు డ్రెస్సులు పంపిణీ చేశారు. కందుకూరు వాసవి క్లబ్ లెజెండ్స్ ప్రెసిడెంట్ రవ్వా శ్రీనివాసులు, సెక్రటరీ ఇన్నమూరి శ్రీనివాసులు,జెడ్. సి. కోట వెంకటేశ్వర్లు, శ్రీరామ సాయిబాబా వెల్ఫేర్ సొసైటీ సభ్యులు చీదెళ్ల మణికంఠ, కొణిజేటి విజయ్ కుమార్, కొత్త నరేంద్ర కుమార్ ఉన్నారు.

అధికారులకు వార్డుల కేటాయింపు

నెల్లూరు :నగరపాలక సంస్థ అంతర్గత బదిలీలలో భాగంగా ఆరోగ్య శాఖ విభాగం ఇన్‌ఛార్జి శానిటరీ సూపర్‌వైజర్లుగా బదిలీ అయిన ఇద్దరు రెవెన్యూ అధికారులు ఎస్.ఎ.సమద్, వి.రాజేశ్వరి లకు వార్డులను కేటాయించారు. ఈ మేరకు కమిషనర్ సూర్య తేజ ఆదివారం ఉత్తర్వులు జారీ చేశారు.

సిసిరోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం

ప్రజాశక్తి-మర్రిపాడు : మండలంలోని బ్రాహ్మణపల్లిలో మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో సిసిరోడ్ల నిర్మాణం పనులను టిడిపి సీనియర్ నాయకులు బిజివేముల సురేంద్రనాథ్ రెడ్డి, రాజాల రామకృష్ణారెడ్డి, వనిపెంట వెంకటసుబ్బారెడ్డి ప్రారంభించారు. పంచాయతీకి మంజూరైన సిసిరోడ్లను గ్రామస్తుల అభిప్రాయం మేరకు గ్రామం నుండి జాతీయ రహదారికి వెళ్లే రోడ్డు నుండి పోలేరమ్మ గుడి వరకు వేయనున్నట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ హయాంలో పల్లెల్లో మౌలిక సదుపాయాలు శరవేగంగా జరుగు తున్నాయన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయు డు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గ్రామాల అభివృద్ధికి అధిక ప్రాధాన్యత నిచ్చి సిసిరోడ్లు, చెట్ల పెంపకంకు ప్రాధాన్యత ఇచ్చార న్నారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా పంచాయ తీల అభివృద్ధే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తుందన్నారు.

ముమ్మరంగా టిడిపి సభ్యత్వం

ప్రజాశక్తి-ఉదయగిరి : తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదులను వేగవంతం చేస్తున్నట్లు టిడిపి మండల నాయకులు పేర్కొన్నారు. ఆదివారం మండల పరిధిలోని కొండాయపాలెం పంచాయతీ గంగిరెడ్డిపల్లి పార్టీ రాష్ట్ర కార్యదర్శి మన్నేటి వెంకటరెడ్డి అతిథి గృహంలో మండల నాయకుల సమావేశం ఏర్పాటు చేసి పలువురు మాట్లాడారు. టిడిపి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సభ్యత్వ నమోదు కార్యక్రమం చాలా మందకుడిగా కొనసాగుతుందని తెలిపారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి ఆరు నెలల కావస్తున్న సందర్భంగా నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు నియోజకవర్గ కేంద్రాల్లో శాసనసభ్యులు కాకర్ల సురేష్ మండలాలుగా ప్రత్యేక సమావేశాలు నిర్వహించి సభ్యత నమోదు కార్యక్రమం చేపట్టారన్నారు. ఈ కార్యక్రమాలను ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకొని నియోజకవర్గంలో మొదటిగా నిలిచేందుకు కృషి చేయాలని వారు కోరారు. కార్యక్రమంలో భాస్కర్ రెడ్డి, మాజీ జెడ్‌పిటిసి వెంకటేశ్వర్లు, ఓబుల్ రెడ్డి, మాబాషా, గాజుల బాబు, మట్ల రామయ్య, లక్ష్మయ్య, రాజా, కార్యకర్తలున్నారు.

ఘనంగా గంధమహోత్సవం

ప్రజాశక్తి-ఎఎస్‌పేట : మండలంలోని గండు వారిపల్లి గ్రామంలో ఆస్థాన ఏ కాదరి మహబూబి యా వారి దర్గాలో 14వ గంధ మహోత్సవంలో తొలిరోజు గంధం కలశాన్ని బకీర్ వాయిద్యాలతో వెలుగుల మధ్య గ్రామోత్సవం నిర్వహించారు. అనంతరం దర్గా వద్ద ప్రత్యేక ప్రార్ధన నిర్వహిం చారు. హాకీర్ సయ్యద్ మహబూబ్ అలీ భాషా బాబా వారు గంధాన్ని భక్తులకు పంపిణీ చేశారు.

పోలీసులకు ప్రొసీజర్ క్లాసులు

ప్రజాశక్తి-కావలి : స్థానిక కోర్టు భవనాల ప్రాంగణంలో ఉన్న పబ్లిక్ ప్రాసిక్యూటర్ హాల్లో కావలి కోర్టు పరిధిలో ఉన్న సిఐలు, ఎస్ఐలు, కోర్టు కానిస్టేబుళ్లకు కావలి సెషన్స్ కోర్టు అడిషనల్ పి.పి. కె.రామకృష్ణ, ఎడిఎం కోర్టు ఎంపిపి కె.మృదుల కలిసి, పోలీసు ప్రొసీజర్ క్లాసులు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అరెస్టు, రిమాండ్, కోర్టుల్లో నిందితులను ఎలా హాజరు పరచాలనే విషయాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎపిపి కె.మృదుల, సిఐలు, ఎస్ఐలు, కానిస్టేబుల్స్ పాల్గొన్నారు.

అయ్యప్పస్వామికి పూజలు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని తోటవీధిలో శనివారం రాత్రి అయ్యప్పస్వామి పడిపూజ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. టిడిపి యువ నాయకురాలు శాంతి ఆధ్వర్యంలో అయ్యప్పస్వామి 18 మెట్లను ఏర్పాటు చేసి విశేష పూజలు నిర్వహించారు. ఈ పూజ కార్యక్రమానికి టిడిపి పట్టణ అధ్యక్షుడు తుమ్మల చంద్రారెడ్డి పూజా కార్యక్రమంలో పాల్గొని విశేషపూజలు నిర్వహించారు. పట్టణంలోని వివిధ ప్రాంతాలకు చెందిన మాలధారులు పూజా కార్యక్రమాల్లో పాల్గొని అయ్యప్ప నామసంకీర్తన భజనలు చేశారు. అనంతరం మాలధారులకు భిక్ష ఏర్పాటు చేశారు.

ప్రజాశక్తి-కోవూరు: అయ్యప్ప దీక్ష తీసుకున్న భక్తులకు ముస్లిములు అన్నదానం నిర్వహించి మత సామరస్యాన్ని చాటారు. మండలంలోని పడుగుపాడు గ్రామంలోని నేతాజీనగర్‌లోని రామాలయంలో జెబియా ట్రస్ట్ తరఫున ముస్లిం సోదరులు 100 మందికిపైగా అయ్యప్ప మాల ధరించిన భక్తులకు శనివారం రాత్రి భిక్ష (అన్నదానం) నిర్వహించారు. కోవూరు సిఐ సుధాకర్‌రెడ్డి, ఎస్ఐ రంగనాథ్ గౌడ్ పాల్గొని భక్తులకు స్వయంగా భిక్షను వడ్డించారు.

ప్రజాశక్తి-విడవలూరు: మండల పరిధిలోని రామతీర్థం గ్రామంలో వెలసి ఉన్న గ్రామ దేవత అంకమ్మ తల్లికి ఆదివారం ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించి భక్తులు వారివారి కోర్కెలను తీర్చుకున్నారు. గ్రామంలోని భక్తులే కాక జిల్లాలోని నలుమూలల నుండి పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని ప్రత్యేక అభిషేకాలతో రకరకాల పూలతో అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ ప్రధా అర్చకులు కోరిన కోర్కెలు ఈ దేవాలయంలో తీరుతాయని భక్తుల విశ్వాసమని అన్నారు.

మంచిమాట కార్యక్రమం

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : తెలుగు భారతి సేవాసమితి వారి ఆధ్వర్యంలో ప్రతినెలా నిర్వహించే 'మంచి మాట' కార్యక్రమం ఆదివారం ఆత్మకూరు స్థానిక గాంధీజనసంఘం ప్రాంగణంలోని తెలుగు భారతి సమావేశ మందిరంలో జానపద కళలు అనే అంశంపై ప్రధాన వక్త కొల్లా వెంకటేశ్వర్లు సుదీర్ఘంగా ఉపన్యసించారు. కార్యక్రమంలో తెలుగు భారతి సేవాసమితి అధ్యక్షులు సోమవరపు సుబ్బారాయుడు, గౌరవాధ్యక్షులు అంకినపల్లె గోవింద రెడ్డి, సహాధ్యక్షులు కొల్లా వెంకటేశ్వర్లు, గౌరవ సలహాదారులు ఎస్ వి రమణయ్య, ఎస్.యానాది రెడ్డి, కె వి శేషారెడ్డి, వి.నారాయణ రావు, సహ ప్రధాన కార్యదర్శి రామిరెడ్డి, ఉపాధ్యక్షులు టి వి సుబ్బయ్య, ఓంకారం రాజు, రాఘవేంద్ర రావు, పెంచలరెడ్డి, ప్రచార కార్యదర్శి కలిశెట్టి రవీంద్ర కుమార్, వెంకట కృష్ణయ్య, గంజి పెంచలయ్య, సుబ్బారెడ్డి, రామమోహన్ రెడ్డి, వెంకయ్య, బండారు వెంకటేశ్వర్లు, అపర్ణా చక్రవర్తి పాల్గొన్నారు.

ఘనంగా ఎన్‌సిసి డే

ప్రజాశక్తి-కావలి : వెంగళరావు నగర్‌లోని శ్రీ పొట్టి శ్రీరాములు పురపాలక ఉన్నత పాఠశాల 10వ ఆంధ్ర నావెల్ యూనిట్ ఆధ్వర్యంలో ఆదివారం ఎన్.సి.సి. డేను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన పాఠశాల ప్రధానోపాధ్యాయులు సయ్యద్. హయ్యాల్ హయ్యూమ్ మాట్లాడుతూ ఎన్.సి.సి. ఆవశ్యకతను వివరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన పాఠశాల ఎస్.ఎం.సి. చైర్‌పర్సన్ వై.కల్లయ్య, విశిష్ట అతిథి, 18వ వార్డు ఇన్‌ఛార్జి శానం హరి, ఎన్.సి.సి. థర్డ్ ఆఫీసర్ తిప్పిరెడ్డి కొండారెడ్డి 2022-2024 బ్యాచ్‌కు చెందిన కేడేట్స్‌కు ' ఎ ' సర్టిఫికెట్లులను ఎస్.ఎం.సి. చైర్‌పర్సన్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. కార్యక్రమంలో పాఠశాల వైస్ చైర్‌పర్సన్ చల్లా శ్రీనివాసులు, జీవశాస్త్ర అధ్యాపకులు కె.ఎస్. అంజాద్ ఆలీ పాల్గొన్నారు.

త్వరలోనే కాపు భవన నిర్మాణం

ప్రజాశక్తి-కావలి : సంవత్సరంలోపు కాపు భవనాన్ని నిర్మిస్తానని, భవన నిర్మాణానికి రూ.25లక్షలు ఆర్థికసాయం చేస్తానని ఎంఎల్‌ఎ దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి తెలిపారు. ఆదివారం పట్టణంలోని పెంకుల ఫ్యాక్టరీ సమీపంలోని ఏటూరి రామిరెడ్డి కళ్యాణ మండపంలో జరిగిన కాపుల కార్తీక వనభోజన మహోత్సవ కార్యక్రమంలో ఎంఎల్‌ఎ పాల్గొన్నారు. కార్యక్రమానికి విచ్చేసిన ఎంఎల్‌ఎకు కాపులు ఘన స్వాగతం పలికి, సత్కరించారు. వివిధ పోటీల్లో గెలుపొందిన వారికి ఎంఎల్‌ఎ చేతులమీదుగా బహుమతుల ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఎంఎల్‌ఎ మాట్లాడుతూ గత ఎన్నికల్లో ఎంఎల్‌ఎ తాను గెలుపొందడానికి కాపులు విశేషంగా కృషి చేశారని తెలిపారు. నీతి, నిజాయితీ, ధైర్యం, పట్టుదలకు కాపులు ప్రతీక అని అన్నారు. కావలి నియోజకవర్గ ప్రజల ఆకాంక్షకు అనుగుణంగా కావలిని అభివృద్ధి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో పెద్దఎత్తున కాపు నాయకులు పాల్గొన్నారు.

కాపులు ఐకమత్యంగా ఉండాలి

ప్రజాశక్తి-కావలి : కాపులు ఐకమత్యంతో పెద్దన్న పాత్ర పోషిస్తూ, రాజ్యాధికారం దిశగా పయనించాలని జనసేన కావలి నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఆళహరి సుధాకర్ పిలుపునిచ్చారు. ఆదివారం కాపుల కార్తీక వనభోజన మహోత్సవంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కావలి టౌన్, వైకుంఠపురం ఏటూరి రామిరెడ్డి కళ్యాణ మండపంలో జరిగిన "కాపు కులస్తుల కార్తీకమాస వనభోజన మహోత్సవం"లో కావలి నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్‌ఛార్జ్ అళహరి సుధాకర్ పాల్గొన్నారు.

అధ్వానంగా రోడ్డు..



ప్రజాశక్తి-సైదాపురం : మండల పరిధిలోని మర్లపూడి గ్రామపంచాయతీలో జెడ్‌పి హైస్కూల్‌కు పోయే ప్రధాన రహదారికి రోడ్డు నిర్మాణం చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు జనవాసాల మధ్య నిలిచిన నీరు మురుగునీరుగా మారడం దుర్భరంగా మారింది. ఈ సమయంలో పాఠశాలకు వెళ్లేందుకు ఉపాధ్యాయులు, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కనీసం సరైన రోడ్డు లేకపోవడంతో గ్రామస్తులు అవస్థలు పడుతున్నారు. కూటమి ప్రభుత్వంలోనైనా ఈ ప్రధాన రహదారికి మోక్షం కలిగించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

కేశవ్, మర్లపూడి గ్రామస్తుడు : జనవాసాల మధ్య మురుగు నీరు చేరి దోమలకు ఆవాసంగా మారడంతో గ్రామంలో ప్రజలు రోగుల బారిన పడుతున్నాం. ఎన్నో కథనాలు ఎన్నో అర్జీలు అయినా ఈ సమస్యకు పరిష్కారం కాకపోవడం చాలా బాధాకరం. ఉన్నతాధికారులు నాయకుల స్పందించి ఈ సమస్యకు పరిష్కరించాలి.

జిల్లాలో హెచ్‌ఐవి తగ్గుముఖం

- డిఎల్ఎటిఒ డాక్టరు ఖాదర్‌వలీ

ప్రజాశక్తి-నెల్లూరు

హెచ్‌ఐవి, ఎయిడ్స్ అన్న మాటలు నేటికి సమాజాన్ని వణికిస్తున్నాయి. అసురక్షిత శృంగారం, కలుషిత రక్తం వల్ల ఒకరి నుంచి మరొకరికి సోకే ఈ వ్యాధి నిరోధక శక్తిని బలహీనం చేస్తుంది. సిడి 4 కణాల సంఖ్యను తగ్గిపోవడం వల్ల సులభంగా ప్రాణాంతక వ్యాధులకు గురికావాల్సి వస్తుంది. దాని ఫలితంగా తీవ్ర అనారోగ్యానికి గురైన వారు ప్రాణాలు కోల్పోయే దుస్థితి ఏర్పడుతుంది. అటువంటి వైరస్ జిల్లాలో గతంలో ఎంత శాతం ఉండేది.. ప్రస్తుతం ఆ వైరస్ తగ్గుముఖం పట్టిందా అన్న ప్రశ్నలకు జిల్లా లెప్రసీ, ఎయిడ్స్ అండ్ క్షయ నివారణాధికారి డాక్టరు ఖాదర్ వలీ మాటల్లో..

ఇంటర్వ్యూ

ప్రశ్న. జిల్లాలో హెచ్‌ఐవి, ఎయిడ్స్ వ్యాధి తీవ్రత తగ్గుముఖం పట్టిందా.. లేక పెరుగుతుందా..?, ఉమ్మడి జిల్లాలో హెచ్‌ఐవి, ఎయిడ్స్ వైరస్ గర్భిణీలల్లో గతంలో ఎంత శాతం నమోదు అయింది. ప్రస్తుతం ఎంత శాతం ఉంది..? అసలు హెచ్‌ఐవి సోకినప్పుడు లక్షణాలు ఏ విధంగా ఉంటాయి..?

జవాబు. జిల్లాలో 2002 గణాంకాలను పరిశీలిస్తే హెచ్‌ఐవి తీవ్రత 17.8 శాతంగా నమోదైంది. ప్రస్తుతం 2024 నాటికి 0.6 శాతానికి చేరుకుంది. 2002లో ఈ వైరస్‌తో బాధపడుతున్న గర్భిణుల శాతం 2.7 నమోదు కాగా ప్రస్తుతం 0.05 శాతానికి చేరుకుంది. ప్రభుత్వం వద్ద ఉన్న లెక్కల ప్రకారం ఈ వైరస్‌తో బాధపడుతూ చికిత్సలు పొందుతున్న వారి సంఖ్య 12,000లు ఉంది. హచ్‌ఐవి సోకిన తొలి రోజుల్లో 'ఫ్లూ' లక్షణాలు కనిపిస్తాయి. నాలుగు వారాలకు పైగా ఈ సమస్యతో బాధపడుతారు. జ్వరం, తలనొప్పి, కీళ్ల, కండరాలు నొప్పి, శరీరంపై దద్దుర్లు ఏర్పడటం, గొంతునొప్పి, విపరీతంగా చెమటలు పట్టడం లక్షణాలుగా చెప్పవచ్చు. ఎలీసా పరీక్ష ద్వారా హెచ్‌ఐవి వైరస్‌ను గుర్తిస్తారు. వైరస్ సోకిన 3 నుంచి 6 నెలల తరువాత పరీక్షల్లో నిర్ధారణ అవుతుంది. హెచ్‌ఐవి తీవ్రత ప్రస్తుతం ఉమ్మడి రాష్ట్రంలో జిల్లా 8వ స్థానంలో ఉంది.

ప్రశ్న. హెచ్‌ఐవి, ఎయిడ్స్ బాధితులు ఆ వైరస్ నివారణ కోసం, వ్యాధి తీవ్రతను తగ్గించేందుకు ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకున్నది..? జిల్లాలో ఆ చర్యలు అందుబాటులో ఉన్నాయా..?

జవాబు. హెచ్‌ఐవి, ఎయిడ్స్ బాధితులు ఆ వ్యాధి తీవ్రతను తగ్గించుకొనేందుకు, జీవితకాలాన్ని పెంచుకొనేందుకు, నివారణ కోసం జిల్లాలో ఎఆర్‌టి సెంటర్ అందుబాటులో ఉంది. జిజిహెచ్‌ల ఈ ఎఆర్‌టి సెంటర్ సేవలు బాధితులకు అందజేస్తుంది. ఈ సెంటర్ నుంచి 11,015 మంది బాధితులు మందులు తీసుకుంటున్నారు. ప్రతి గర్భిణీకి కాన్పు సమయంలో వైద్య పరీక్షలు నిర్వహించి ఏదైనా పరిస్థితుల్లో తల్లి పాజిటివ్ అయితే పుట్టే బిడ్డకు ఈ వైరస్ సోకకుండా ఉండేందుకు నూతన చికిత్స విధానం అందుబాటులో ఉంది. ఎయిడ్స్, హెచ్‌ఐవి రహిత జిల్లాగా రూపొందించేందుకు కళాజాతా కార్యక్రమాలు నిర్వహించడం, రెడ్ రిబ్బన్ క్లబ్ ఏర్పాటు చేసి అవగాహన కల్పించడం, రక్తదానపై ప్రజలకు పూర్తి స్థాయిలో అవగాహన కల్పించే కార్యక్రమాలు క్రమం తప్పకుండా నిర్వహిస్తున్నాం. తాము నిర్వహించే అవగాహన కార్యక్రమాలు 7 స్వచ్ఛంద సేవాసంస్థల సహకారంతో విజయవంతంగా జిల్లాలో చేపడుతున్నాం.

ప్రశ్న. హెచ్‌ఐవి, ఎయిడ్స్ నిర్ధారణ నిమిత్తం జిల్లా వ్యాప్తంగా పరీక్షలు నిర్వహించేందుకు రక్తనమూనాలు ఎన్ని సేకరిస్తున్నారు, పరీక్షలు చేయగా హెచ్‌ఐవి పాజిటివ్‌గా ఎన్ని నిర్ధారణ అవుతున్నాయి.. పరీక్షలు చేసుకొనే వారి సంఖ్య పెరుగుతుందా.. తగ్గుతుందా.. వాటి వివరాలు తెలియజేయగలరు..?

జవాబు. హెచ్‌ఐవి, ఎయిడ్స్ నిర్ధారణ పరీక్షలు చేయించుకొనే వారి సంఖ్య ప్రతేడాది పెరుగుతుంది. ఎందుకంటే ఎటువంటి శస్త్ర చికిత్సలు నిర్వహించాలన్నా విధిగా హెచ్‌ఐవి, ఎయిడ్స్ నిర్ధారణ పరీక్షలు వైద్య ఆరోగ్యశాఖ చేస్తుంది. ఈ నేపథ్యంలో 2012-13వ సంవత్సరం 52,786 మంది నుంచి రక్త సేకరణ చేసి పరీక్షలు నిర్వహించగా 1,895 (3.6 శాతం) మందికి పాజిటివ్‌గా నిర్ధారణ అయింది. 2013వ సంవత్సరం 58,524 మందికి పరీక్షలు నిర్వహించగా 1,763 (3 శాతం) మందికి పాజిటివ్‌గా రిపోర్టు వచ్చింది. 2014-15లో 63,972 మందికి రక్త పరీక్షలు చేయగా 1700 (2.7 శాతం)మందికి పాజిటివ్ వచ్చింది. 2015-16లో 67521 మంది అనుమానితుల నుంచి రక్తం సేకరించి పరీక్షలు చేయగా 1577 (2.3 శాతం) మందికి పాజిటివ్‌గా నిర్ధారణ అయింది. 2016-17లో 79,324 మంది నుంచి రక్తం సేకరించి పరీక్షలు చేయగా 1597 (2 శాతం) మందికి పాజిటివ్ నిర్ధారణ అయింది. 2017-18లో 78566 మందికి పరీక్షలు చేయగా 1301 (1.7 శాతం) మందికి నిర్ధారణ అయింది. 2018-19లో 74.933మందికి పరీక్షలు చేయగా 1115 (1.5శాతం), 2019-20లో 73,637 మందికి పరీక్షలు చేయగా 965 (1.3 శాతం), 2020-21లో 33,896 మందికి పరీక్షలు చేయగా 536 (1.6 శాతం), 2021-22లో 83,735 మందికి పరీక్షలు నిర్వహించగా 662 (0.8 శాతం), 2022-23లో 98329 మంది నుంచి రక్తం సేకరించి పరీక్షలు చేయగా 768 (0.7 శాతం), 2023-24లో 121946 మంది నుంచి రక్త నమూనాలు సేకరించి నిర్ధారణ పరీక్షలు చేయగా 751 (0.6 శాతం) మందికి పాజిటివ్ అని నిర్ధారణ అయింది. 2024-అక్టోబరు చివరి వరకు 1,30,886 మందికి పరీక్షలు చేయగా 500 (0.4శాతం) మందికి పాజిటివ్‌గా రిపోర్టు వచ్చింది.

ప్రశ్న. హెచ్‌ఐవి బాధితులకు ప్రభుత్వం నుంచి ఆర్థికసాయం అందుతుందా.. ఎంతమంది లబ్ధి పొందుతున్నారు. ఆర్థిక సాయం పొందాలంటే అర్హత ఏమిటీ..?

జవాబు. హెచ్‌ఐవి బాధితులు తమ పేర్లను సమీప ఎఆర్‌టి సెంటర్లలో నమోదు చేసుకోవాలి. క్రమం తప్పకుండా ప్రభుత్వం అందజేస్తున్న మందులు తీసుకోవాలి. ఏదైనా పరిస్థితుల్లో ఎఆర్‌టి సెంటర్ నుంచి మందులు మూడు నెలలు తీసుకోకుండా ఉంటే పెన్షన్ తీసుకొనేందుకు అర్హత కోల్పోతారు. విద్యుత్తు బిల్లు ఎక్కువగా వచ్చినా, ప్రభుత్వం నుంచి ఎటువంటి పెన్షన్ (వితంతు, వృద్ధాప్య) తీసుకుంటున్నా, ఈ పెన్షన్ తీసుకొనేందుకు అర్హత కోల్పోతారు. ప్రస్తుతం ఉమ్మడి జిల్లాలో 2773మంది హెచ్‌ఐవి బాధితులు ప్రభుత్వం నుంచి పెన్షన్ రూ.6 వేలు అందజేస్తుంది. 2వేల మంది హెచ్‌ఐవి బాధితులు రకరకాల కారణాల వల్ల ప్రభుత్వం పెన్షన్ నిలిపివేసింది. గడిచిన రెండు సంవత్సరాలుగా హెచ్‌ఐవి బాధితులకు ప్రభుత్వం పెన్షన్ తీసుకొనేందుకు అనుమతులు రాకపోవడంతో 3వేల మంది బాధితులు ఎదురు చూస్తున్నారు. మొత్తంగా రకరకాల కారణాలతో పెన్షన్ నిలిచిపోయిన వారి సంఖ్య 2వేలు, నూతనంగా దరఖాస్తు చేసుకున్న వారి సంఖ్య 3వేలు మొత్తం కలుపుకోని 5వేల మంది బాధితులు ప్రభుత్వం అందజేసే పెన్షన్ కోసం ఎదురు చూస్తున్నారు.

నిందితులపై కేసు నమోదు చేయాలి

- కెవిపిఎస్ డిమాండ్

ధ్వంసమైన చెట్లు

ప్రజాశక్తి-నెల్లూరు : దళిత దంపతులపై దాడి చేసి, వారి పొలాన్ని ధ్వంసం చేసిన వారిని కఠినంగా శిక్షించేలా నిందితులపై పోలీసులు కేసు నమోదు చేయాలని కెవిపిఎస్ నాయకులు డిమాండ్ చేశారు. ఆదివారం ఘటనాస్థలంలో పరిశీలించిన కెవిపిఎస్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు నేలపాటి రఘురామయ్య, ఆలూరు తిరుపాలు మాట్లాడారు. నెల్లూరు రూరల్ పరిధిలోని పాతమిట్టపాలెం, నారాయణ మెడికల్ కలశాల సమీపంలో తన తండ్రి దారా చిన్నయ్య నుండి దారా శివయ్యకు, ప్రభుత్వం వారు మంజూరు చేసిన 1-60సెంట్లు భూమిలోనికి తేదీ 23-11-2024న బిరదవోలు ప్రదీప్ రెడ్డి, బిరదవోలు శైలజ, యర్రమక లక్ష్మి, నీలపురెడ్డి ప్రసూన, మరి కొంతమంది రౌడీమూకలు అక్రమంగా ప్రవేశించారన్నారు. దళితుడి భూమిలో ఉన్న చెట్లను ప్రొక్లెయిన్ ద్వారా తొలగించారని తెలిపారు. దళితుడైన శివయ్య కుటుంబం గత 30యేళ్ల నుంచి పండ్ల చెట్ల ద్వారా వచ్చిన పండ్లు అమ్మి, జీవనం సాగిస్తున్నారని, ఈరోజు బిరదవోలు ప్రదీప్ రెడ్డి మరి కొంతమంది, దారా శివయ్యపై దాడి చేస్తూ, కులం పేరుతో దూషించి, హెచ్చరించి, శివయ్య అతని భార్యపై పిడుగుద్దులు గుద్ది బురదలోకి తోసేశారన్నారు. వారుప్రాణాలను అరచేతిలో పెట్టుకొని, భూమిని, పంటను వదల్లేక, పొలంలోని చెట్లను తొలగిస్తున్న ప్రొక్లెయిన్‌కు శివయ్య అడ్డుగా పడుకోగా, చెట్లను తొలగించడం ఆపి, అక్కడ నుండి వెళ్లిపోయారని తెలిపారు. అప్పటికే 12 సంవత్సరాల నుండి పెంచిన 4 కొబ్బరిచెట్లు, 8 సంవత్సరాల నుండి పెంచుతున్న 33 జామచెట్లు, 12 సంవత్సరాల నుండి పెంచిన 3 సపోట చెట్లు, 40 జామాయిల్ చెట్లు, 4 అరటి చెట్లు, 15 సంవత్సరాల వయస్సు కలిగిన 2 నేరేడు చెట్లు, పెద్ద రేగు కాయల చెట్లు, ఒక చెర్రీ పండ్ల చెట్లు, 2 మునగ చెట్లు నేలమట్టం చేశారన్నారు. ఫెన్సింగ్‌ను సైతం పూర్తిగా నాశనం చేశారని తెలిపారు. దళితులపై దాడి చేసి, పొలాన్ని ధ్వంసం చేసిన వారిపై వెంటనే అట్రాసిటీ కేసు నమోదు చేయాలని, బాధితులకు న్యాయం చేయాలని కోరుతున్నామన్నారు. లేనిపక్షంలో బాధితులతో ఆందోళన నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో కెవిపిఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు జి.సుధీర్, పచ్చ కిరణ్, నాయకులు అల్లాడి గోపాల్, ఎం.సింహగిరి, తదితరులు పాల్గొన్నారు.

టిడిపి సభ్యత్వ నమోదు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : ఆత్మకూరు మున్సిపాలిటీ 19వ వార్డులో టిడిపి సభ్యత్వం నమోదు కార్యక్రమం ఆదివారం టిడిపి నాయకుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి పట్టణ అధ్యక్షులు తుమ్మల చంద్రారెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలతో రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి సూచనలతో టిడిపి సభ్యత్వ నమోదు చేస్తున్నట్లు తెలిపారు. వంద రూపాయల సభ్యత్వంతో రూ.5లక్షల మేర బీమా సౌకర్యం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కల్పించారని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా తెలుగు యువత నాయకులు పిడికిటి వెంకటేశ్వర్లు నాయుడు, ఆత్మకూరు మున్సిపాలిటీ వైస్‌చైర్మన్ సర్దార్, 18వ వార్డు కౌన్సిలర్ గంధర్ల వేణు, సయ్యద్ అస్లాం, వినాయకుల్లా, బిసి నాయకులు వలిపి వెంకటయ్య, సుబ్బరాయుడు, సుబ్బయ్య, వలపు తిరుపాలు, కోటకొండ సుబ్బరాయుడు, వర్ల సుబ్బారావు, సోషల్ మీడియా సిబ్బంది పాల్గొన్నారు.

సరుకులు పంపిణీ

ప్రజాశక్తి-కావలి : డి.ఆర్.విశ్వోదయ సేవా సమితి ఆధ్వర్యంలో ఆదివారం కావలి వెంగళరావు నగర్‌లోని తమ కార్యాలయంలో డి.ఆర్. పేరుపై 60మంది నిరుపేద వృద్ధులకు రూ.60వేలు విలువ చేసే 10కేజీలు బియ్యం, వంటింటి సరుకులు పంపిణీ చేశారు. ఈ నిత్యావసర సరుకులు పంపిణీ కార్యక్రమంలో కావలి మండల విద్యాశాఖాధికారులు గోవిందయ్య, వెంకట సుబ్బయ్య ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. డి.ఆర్. గొప్ప మానవతావాది అని, అణగారిన వర్గాల దుఃఖ నివారణకు కళాశాలలు, హాస్టల్స్ నెలకొల్పన మహా విద్యాదాత అని,ఉత్తమ మేధావిగా, మానవ రత్నంగా కొనియాడారు. రెక్టార్ వినయకుమార్ రెడ్డి ఆధ్వర్యంలో జరుగుతున్న సేవలను కొనియాడారు. కార్యక్రమంలో విశ్వోదయ రెక్టార్ దొడ్ల వినయ్‌కుమార్ రెడ్డి, సేవాసమితి చైర్ పర్సన్ దొడ్ల లక్ష్మీ, డైరెక్టర్ కూనం తాతిరెడ్డి, సేవాసమితి సభ్యులు నల్లూరు రామకృష్ణ, సతీష్ సింగ్, ఎన్.సి.సి. ఎ.ఎన్.ఒ. కిరణ్ కుమార్, ఎన్.సి.సి విద్యార్థులు పాల్గొన్నారు.

ధర్నా జయప్రదానికి పిలుపు

ప్రజాశక్తి-ఎఎస్‌పేట

ఆత్మకూరులో 26వ తేదీన జరిగే మహాధర్నా విజయవంతం చేయాలని, ధర్నాను ఆత్మకూరు బస్టాండు వద్దనున్న అంబేద్కర్ విగ్రహం నుండి ర్యాలీగా బయల్దేరి ఆర్‌డిఒ ఆఫీస్‌లో ధర్నా నిర్వహిస్తున్నట్లు జిల్లా రైతు సంఘం నాయకులు గంటా లక్ష్మీపతి మాట్లాడుతూ తెలిపారు. మండల పరిధిలోని సిఐటియు కార్యాలయంలో మండలస్థాయి కమిటీ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ధర్నా ప్రధానంగా దేశవ్యాప్తంగా 500 జిల్లాల్లో భారీ ఎత్తున రైతులు, కౌలు రైతులు, వ్యవసాయ కార్మికులు, గ్రామీణ పట్టణ పేదలు, కార్మికులు, మహిళలు, ప్రజా సంఘాలు యావన్మంది ఐక్యమై అత్యంత న్యాయమైన డిమాండ్లకు పరిష్కారం కోసం పోరాటం జరుగుతుందన్నారు. ఉపాధి హామీ కూలీలకు, పని దినాలను 200లకు పెంచి రోజువారి వేతనం రూ.600 పెంచాలన్నారు. గృహ వినియోగదారులకు ట్రూఅప్, ప్రీపెయిడ్ ఛార్జీల భారాన్ని వినియోగ దారులపై మోపరాదని తెలిపారు. సోమశిల డ్యామ్ ఆఫ్రాన్ పనులను త్వరితగతను పూర్తి చేయాలని, సోమశిల జలాశయాల నీటిని మండలంలోని ప్రతి చెరువుకు అందించాలన్నారు. కృష్ణపట్నం పోర్టులో మూసివేసిన కంటైనర్ టెర్మి నల్‌ను పునరుద్ధరించి ఉద్యోగాల కోల్పోయిన 10వేల మందికి ఉద్యోగాలు కల్పించాలన్నారు. 29 కార్మిక చట్టాలను రద్దుచేసి తెచ్చిన కార్మిక వ్యతిరేక, కార్పొరేట్ అనుకూల నాలుగు లేబర్ కోడ్‌లను వెంటనే ఉపసంహరించాలన్నారు. మిర్చి, మినుము, మొక్క జొన్న, పత్తి రైతులకు గిట్టుబాటు ధర కల్పించి, గోడౌన్లలో ఉన్న నిల్వలను ప్రభుత్వ మార్కెట్ చేయాలన్నారు. అదేవిధంగా మండల కార్యదర్శి నిషార్ అహ్మద్ మాట్లాడుతూ ఈ ధర్నాను ఎఎస్‌పేట మండలంలోని రైతులు సిపిఎం నాయకులు, కార్యకర్తలు విరివిగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు గయాజ్, సత్తార్, మహబూబ్ బాషా, మాజీ కార్యదర్శి అస్లాం, తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న నాయకులు

యుటిఎఫ్ స్వర్ణోత్సవ వేడుకలు

ప్రజాశక్తి-మర్రిపాడు

మర్రిపాడులో..

యుటిఎఫ్ స్వర్ణోత్సవ మహాసభలను ఆదివారం స్థానిక యుటిఎఫ్ భవన్‌లో ఘనంగా నిర్వహించారు. స్వర్ణోత్సవ సంబరాలలో భాగంగా యుటిఎఫ్ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ యుటిఎఫ్ సంఘం సామాజిక స్పృహ, సామాజిక బాధ్యతతో విద్యాభివృద్ధికి పాటుపడుతూ ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణ, ఉపాధ్యాయ సంక్షేమం కోసం నిర్విరామంగా కృషి చేస్తుందన్నారు. గతంలో యుటిఎఫ్‌లో వివిధ బాధ్యతలలో పనిచేసి పదవీ విరమణ పొందిన పలువు విశ్రాంత ఉపాధ్యాయులు వి.మాల కొండయ్య, కె.మస్తానయ్య, కె.వి.రమణయ్య, పి.రామయ్య, కె.అరుణమ్మ, జి.సుబ్బరాయుడు, పి.వెంకటసుబ్బయ్య, పి.సత్యం, ఎస్.చలమ రాజు, బి.అనంతరామయ్య, వై.గంగాధర్, జి.తిరుపతి, ఎం.సుబ్బయ్యలను ఘనంగా సత్కరించారు. అనంతరం నూతన మండల శాఖను ఎన్నుకున్నారు. నూతన కమిటీ అధ్యక్షులుగా పి.విజయభాస్కర్, ప్రధాన కార్యదర్శిగా కె.సుధాకర్, కోశాధికారిగా ఎస్.వెంకటయ్య, మహిళా కార్యదర్శిగా టి.అనుషలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికల అధికారిగా జిల్లా కార్యదర్శి హెచ్.మోహన్ ప్రసాద్, పరిశీలకునిగా జిల్లా ఎస్.డబ్ల్యూ.ఎఫ్ డైరెక్టర్ షేక్ నాయబ్ వ్యవహరించారు. సీనియర్ నాయకుడు జి.సుబ్బారాయుడు ఆధ్వర్యంలో విచ్చేసిన అతిథులందరికీ విందు భోజనం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో యుటిఎఫ్, వామపక్షాల నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

విడవలూరులో..

ప్రజాశక్తి-విడవలూరు : విద్యారంగాన్ని బలోపేతం చేయడమే యుటిఎఫ్ లక్ష్యంగా పని చేస్తుందని ఆదివారం విడవలూరు జెడ్‌పి హైస్కూల్‌లో యుటిఎఫ్ నాయకులు సమక్షంలో జరిగిన నూతన కార్యవర్గ ఎన్నిక విడవలూరు మండల యుటిఎఫ్ నూతన అధ్యక్షుడిగా మైపాటి శ్రీనివాసులు ప్రధాన కార్యదర్శిగా టి విశ్వనాథ్ని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యారంగాన్ని అన్ని విధాలుగా బలోపేతం చేయడమే యుటిఎఫ్ లక్ష్యమన్నారు. కార్యక్రమంలో పూర్వఉద్యమ నాయకులకు సన్మానం చేశారు. ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో యూట్యూబ్ నాయకులు టీచర్లు మస్తానయ్య, శీనయ్య, గోపాల్, వెంకటేశ్వర్లు, మధు, వాణి, కుమారి, తిరుపతమ్మ, తదితరులు పాల్గొన్నారు.

వ్యాయామం తప్పనిసరి

ప్రజాశక్తి-బిట్రగుంట

మారుతున్న కాలాన్ని బట్టి ప్రతిఒక్కరూ తప్పనిసరిగా అరగంట పాటు వ్యాయామం చేయాలని బిట్రగుంట వాకర్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు నూకసాని శ్రీనివాసులు పేర్కొన్నారు. బిట్రగుంట వాకర్ అసోసియేషన్ క్రీడా మైదానంలో ఆదివారం శేఖర్ బాబు ఏర్పాటు చేసిన ట్రీట్‌లో బిట్రగుంట వాకర్స్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బిట్రగుంట వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు సర్జన్‌రాజ్, బిట్రగుంట వాకర్స్ అసోసియేషన్ గౌరవాధ్యక్షులు నూకసాని శ్రీనివాసులు, అసోసియేషన్ ఫౌండర్ కుందుర్తి శ్రీనివాసులు, ట్రెజరర్ పి.జీవన్ కుమార్ మాట్లాడుతూ మారుతున్న కాలంతో పాటు ప్రతిఒక్కరూ క్రమం తప్పకుండా ప్రతిరోజు అరగంట పాటు వ్యాయామం చేయడం వల్ల రోగాలు దరి చేరవని, వ్యాయామం చేయడం వల్ల రోజంతా ఆనందంగా ఉల్లాసంగా ఉంటుందన్నారు. వాకర్స్ అసోసియేషన్ సభ్యులు జిలాని, జనార్దన్, సత్యనారాయణ, మన్యం శ్రీనివాసులు, మురళి, శేఖర్ బాబు, శ్యాంసుందర్, సీనియర్ జర్నలిస్టు ఏనుగుల ప్రభాకర్ రెడ్డి,, ప్రభావతి, ప్రయివేటు పాఠశాల కరస్పాండెంట్లు గోపిశెట్టి శ్రీ హరిబాబు, మనోహర్ నాయుడు, బిట్రగుంట వాకర్స్ అసోసియేషన్ సభ్యులు, రైల్వే విశ్రాంతి ఉద్యోగులు పాల్గొన్నారు.

కబడ్డీ క్రీడాకారుల ఎంపిక

ప్రజాశక్తి-కావలి : ఉమ్మడి నెల్లూరు జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా సీనియర్ బాలుర, బాలికల కబడ్డీ జట్ల ఎంపికను ఆదివారం స్థానిక మినీ స్టేడియంలో నిర్వహించారు. ఈ సందర్భంగా విడివిడిగా బాలికల, బాలుర జట్లను ఎంపిక చేశారు. ఇక్కడ ఎంపికయిన క్రీడాకారులు ప్రకాశం జిల్లా సంతనూతలపాడులో జరుగనున్న 71వ కబడ్డీ స్టేట్ మీట్ టోర్నమెంట్స్‌లో పార్టిసిపేట్ చేస్తారు. ఈ ఎంపిక కార్యక్రమంలో సీనియర్ పి.ఇ.డి. డాక్టర్ ఆర్.మాల్యాద్రి, మాజీ మున్సిపల్ చైర్మన్ నగళ్ల శ్రీనివాస కిరణ్, పిడిలు, జిల్లాలోని కబడ్డీ క్రీడాకారులు, జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు గద్దె వెంకటేశ్వర్లు, సెక్రటరీ వి.శ్రీనివాసులు, జాయింట్ సెక్రటరీ ఆర్.కృష్ణమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

సముద్ర తీరంలో అప్రమత్తత అవసరం

ప్రజాశక్తి-విడవలూరు

మండల పరిధిలోని రామతీర్థం తదితర ప్రాంతాలలో కార్తీక మాసం సందర్భంగా భక్తులు అయ్యప్పలు సముద్ర స్నానం చేసేటప్పుడు అప్రమత్తంగా ఉండాలని సముద్రంలో గుంతలు ఎక్కువగా ఉండడంతో తగు జాగ్రత్తలు, చర్యలు అధికారులు తీసుకుంటున్నారని ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా అప్రమత్తంగా ఉండాలని ఆయన కోరారు. మండలంలో ఎక్కడా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా గట్టి నిగా ఉంచారు.

జర్నలిస్టు నారాయణకు ఎంఎల్‌ఎ పరామర్శ

ప్రజాశక్తి-కావలి : కావలి పట్టణానికి చెందిన జర్నలిస్ట్ బొగ్గవరపు నారాయణ శనివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడి కావలి పట్టణంలోని రామస్వామి హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నాడు. విషయం తెలుసుకున్న కావలి ఎంఎల్‌ఎ దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి ఆదివారం హాస్పిటల్‌కు వెళ్లి నారాయణను పరామర్శించారు. డాక్టర్లను అడిగి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకొన్నారు. మెరుగైన వైద్యం అందించాలని సూచించారు.

బాలశైలజ ఎంపిక

ప్రజాశక్తి-బిట్రగుంట : అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా కాకినాడలో జరిగే ప్రతిభ అవార్డుకు బిట్రగుంట అక్షయ ఉమెన్స్ అసోసియేషన్ రూరల్ డెవలప్‌మెంట్ స్వచ్ఛంద సేవాసంస్థ వ్యవస్థాపకురాలు గోవాల బాల శైలజా ఎంపికైనట్లు తెలిపారు. ఈ సందర్భంగా బాల శైలజ విలేకరులతో మాట్లాడుతూ సామాజిక సేవా రంగంలో 30 సంవత్సరాలుగా సేవలందిస్తున్న డాక్టర్ బొడ్డపాటీ దాసు హ్యూమన్ రైస్ ఫౌండేషన్ వారు కాకినాడలో నిర్వహించే అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా ప్రతిభ పురస్కార్ అవార్డులను డిసెంబర్ 10వ తారీఖున అక్షయ ఉమెన్స్ అసోసియేషన్ రూరల్ డెవలప్‌మెంట్ స్వచ్ఛంద సేవాసంస్థను చేసిన సేవలను గుర్తించిందని తెలిపారు. ప్రతిభ అవార్డు ప్రకటించడంతో ఇంకా బాధ్యతను ఎక్కువగా పెంచిందని తెలిపారు.

స్థల పరిశీలన

ప్రజాశక్తి-వింజమూరు : కార్యకర్తల అభినందన సభకు సభా వేదిక స్థలాన్ని ఎంఎల్‌ఎ కాకర్ల సురేష్, ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి బృందం పరిశీలన చేశారు. నియోజకవర్గస్థాయి కార్యకర్తల అభినందన సభ జరిపేందుకు నాయకులు సమాయత్తమవుతున్నారు. ఎన్నికలు జరిగి నాలుగు నెలల గడుస్తున్న నేపథ్యంలో డిసెంబర్ 3వ తేదీన అభినందన సభ జరిపేందుకు నిర్ణయించారు. నియోజకవర్గంలోని అన్ని మండలాలకు అందుబాటులో ఉన్న వింజమూరులోని ఎస్‌విఎస్ కళ్యాణ మండపం, పక్కనే ఉన్న స్థలాన్ని ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్, నెల్లూరు నుండి వచ్చిన ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి టీం కలిసి ఆదివారం స్థల పరిశీలన చేశారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ గొంగటి రఘునాథరెడ్డి, పొలిటికల్ మేనేజర్ మాలేపాటి చైతన్య, మాజీ సొసైటీ అధ్యక్షులు జూపల్లి రాజారావు, సీనియర్ నాయకులు గువ్వల కృష్ణారెడ్డి, వనిపెంట సుబ్బారెడ్డి, మాజీ ఎంపిటిసి గురజాల వెంకటరమణయ్య, పట్టణ అధ్యక్షులు కోడూరు నాగిరెడ్డి, చేజర్ల భాస్కర్ రెడ్డి, పాములపాటి మాల్యాద్రి, తదితరులున్నారు.

In The Court of The senior Civil Judge, Kavali
OS NO: 148/2010

Between :
S.Upendra Narayana and others - Plaintiffs
Vs
K.Chenchamma and others - Defendents

To,
D17) **Throvagunta Malyadri,**
S/o **Venkateswarlu,**
Siddanakonduru Village Kaligiri Mandal,
SPSR Nellore Dt. అనువారికి,

వాది మీపై దావా దాఖలు చేసి యున్నందుకు మీకు నోటీసు నిమిత్తం **తే09-12-2024ది.** కి వాయిదా వేయబడి ఉన్నది. ఆ దినం **పగలు 10.30.గం. లకు** పై కోర్టు వారి ఎదుట మీరు హాజరై, అక్షేపణలు తెలుపు కొనవలెను. లేని యెడల నీ పరోక్షమందు ఎక్స్ పార్టీగా తీర్మానించబడును.

ఇట్లు,
N.S. కిరణ్ కుమార్,
వాది తరుపు న్యాయవాది, కావలి.

CHANGE OF NAME
I, TUMALLA SUPRIYA (Old Name) bearing Passport No. **H5021772** resident of Door No. 2-179, B C Colony, Thikkavaram, Pallavolu, Nellore, SPSR Nellore Dt.(A.P). do hereby change my name as
THUMMALA SUPRIYA
(New Name)
W/o THUMMALA VENKATA SUBBAIAH

CHANGE OF NAME
I, THUMMALA SUPRIYA resident of Door No. 2-179, B C. Colony, Thikkavaram, Pallavolu,Nellore,SPSR Nellore Dt.(A.P). Parent of THUMMALA POOJITHA declare that my daughter name has changed to **THUMMALA POOJITHA** (New Name) D/o THUMMALA VENKATA SUBBAIAH Bearing Passport No.**H5168950** from TUMALLA POOJITHA (Old Name)